ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ:13.7.2025 సమయం:12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రాజ్యసభకు నలుగురు ప్రముఖులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నామినేట్ చేశారు.
2. భారతదేశ యాక్ట్ ఈస్ట్ విధానానికి సింగపూర్ ప్రధాన కేంద్రంగా ఉందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ పేర్కొన్నారు.
3. ఆక్సియం-4 మిషన్‌లోని భారత వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా సహా మరో ముగ్గురు రేపు తిరుగు ప్రయాణం అవుతారు.
4. ప్రముఖ తెలుగు సినీ నటుడు కోట శ్రీనివాస రావు ఈ ఉదయం మరణించారు.

---------------------------

**PREZ NOMINATION**

రాజ్యసభకు నలుగురు ప్రముఖులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నామినేట్ చేశారు. ప్రముఖ న్యాయవాది ఉజ్వల్ దేవ్‌రావు నికం, సామాజిక కార్యకర్త సి. సదానందన్ మాస్టర్, మాజీ విదేశాంగ కార్యదర్శి హర్ష్ వర్ధన్ శ్రింగ్లా, చరిత్రకారులు, విద్యావేత్త డాక్టర్ మీనాక్షి జైన్‌లను ఎగువ సభకు నామినేట్ చేస్తూ రాష్ట్రపతి నిర్ణయం తీసుకున్నారు. హోం మంత్రిత్వ శాఖ ఒక నోటిఫికేషన్‌లో ఈ నిర్ణయం గురించి తెలియజేసింది. మహారాష్ట్రకు చెందిన నికం ముంబై ఉగ్రవాద దాడుల కేసులో ప్రభుత్వ న్యాయవాదిగా పనిచేశారు. కేరళకు చెందిన సి. సదానందన్ మాస్టర్ విద్యారంగంలో సుదీర్ఘ సేవలందించారు. ఆయన రాజకీయ హింసకు గురై రెండు కాళ్లను కోల్పోయారు. శృంగ్లా అమెరికా, బంగ్లాదేశ్, థాయిలాండ్‌లకు రాయబారిగా కూడా పనిచేశారు. 2023లో భారతదేశ G20 ప్రెసిడెన్సీకి చీఫ్ కోఆర్డినేటర్‌గా పనిచేశారు. డాక్టర్ జైన్ ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని గార్గి కళాశాలలో చరిత్ర అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేశారు.

**NSD**

--------------------

**PM - RAJYA SABHA NOMINATION**

రాజ్యసభకు నామినేట్ అయిన ప్రముఖ న్యాయవాది ఉజ్వల్ దేవ్‌రావు నికం, సామాజిక కార్యకర్త సి సదానందన్ మాస్టర్, మాజీ విదేశాంగ కార్యదర్శి హర్ష్ వర్ధన్ శ్రింగ్లా, చరిత్రకారులు, విద్యావేత్త డాక్టర్ మీనాక్షి జైన్‌లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు. న్యాయ రంగం పట్ల, రాజ్యాంగం పట్ల ఉజ్వల్ నికంకు ఉన్న అంకితభావం ఆదర్శప్రాయమని మోదీ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. ఆయన విజయవంతమైన న్యాయవాదిగా మాత్రమే కాకుండా ముఖ్యమైన కేసులలో న్యాయం కోరడంలో కూడా ముందంజలో ఉన్నారని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

హర్ష్ వర్ధన్ శ్రింగ్లా దౌత్యవేత్త, మేధావి, వ్యూహాత్మక ఆలోచనాపరుడిగా రాణించారని అభిప్రాయపడ్డారు. సి. సదానందన్‌ను అభినందిస్తూ, ఆయన జీవితం ధైర్యం, అన్యాయానికి తలొగ్గకపోవడానికి నిరాకరణకు నిదర్శనమని మోదీ వివరించారు. డాక్టర్ మీనాక్షి జైన్ ఒక పండితురాలు, పరిశోధకురాలు, చరిత్రకారిణిగా తనన ప్రత్యేకతను చాటుకున్నారని మోదీ పేర్కొన్నారు.

**NSD**

--------------------

**JAISHANKAR SINGAPORE**

భారతదేశ యాక్ట ఈస్ట్ విధానానికి సింగపూర్ ప్రధాన కేంద్రంగా ఉందని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ పేర్కొన్నారు. నేటి నుండి సింగపూర్ లో  పర్యటిస్తున్న జైశంకర్ ఈరోజు సింగపూర్ మంత్రి వివియన్ బాలకృష్ణన్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన సింగపూర్ దేశం భారత పాశ్చాత్య విధానాలకు కేంద్రంగా ఉందని సామాజిక మాధ్యమ పోస్టులో అభిప్రాయపడ్డారు. టెమాసెక్ హోల్డింగ్స్ ఛైర్మన్-నియమిత టియో చీ హీన్ తో కూడా జైశంకర్ సమావశమయ్యారు. భారత్ లో జరుగుతున్న మార్పులతో పాటు పెట్టుబడి అవకాశాల

గురించి కూడా చర్చించారు. ప్రపంచం అనివార్యంగా బహుళ ధ్రువంగా మారుతున్న నేపథ్యంలో భారతదేశం ముఖ్యమైన పాత్రను పోషిస్తుందని వివియన్ బాలకృష్ణన్ సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు. మూడు రోజుల పాటు విదేశాంగ మంత్రి రెండు దేశాల్లో పర్యటిస్తారు. సింగపూర్ పర్యటన తర్వాత, విదేశాంగ మంత్రి SCO విదేశాంగ మంత్రుల మండలి సమావేశంలో పాల్గొనడానికి చైనాలోని టియాంజిన్ చేరుకుంటారు.

**NSD**

**--------------------**

**RAJNATH SINGH-UP VISIT**

ఆపరేషన్ సిందూర్ లో మహిళల భాగస్వామ్యంతో భారతదళాలు పాకిస్తాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయగలిగాయని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. లక్నో చౌక్‌లోని మహాకాళి ఆలయ సముదాయంలో కొత్త బ్లాక్‌ను ప్రారంభించిన తర్వాత ఆయన ప్రసంగించారు. ఆపరేషన్ సిందూర్‌లో మహిళా సైనికులు, పైలట్ల కీలక పాత్ర పోషించారని మంత్రి ప్రశంసించారు.

**---------- బైట్ రాజ్ నాథ్ సింగ్ ---------**

మహాకాళి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు సామూహికంగా కృషి చేయాలని మంత్రి కోరారు.

**NSD**

**--------------------**

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

--------------------

**AXIOM MISSION - SHUKLA**

ఆక్సియం-4 మిషన్‌లోని భారత వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా సహా మరో ముగ్గురు రేపు తిరుగు ప్రయాణం అవుతారు. శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఒక సామాజిక మాధ్యమ పోస్టులో ఈ విషయం తెలియజేశారు. ఈ ప్రయాణం భారత కాలమానం ప్రకారం రేపు సాయంత్రం 4 గంటలకు ప్రారంభమవుతుందని మంత్రి తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు భూమికి తిరిగి చేరుకుంటారని ఆయన వివరించారు.

**NSD**

--------------------

**కోట శ్రీనివాస్ రావు**

ప్రముఖ తెలుగు సినీ నటుడు కోట శ్రీనివాస రావు ఈ తెల్లవారుజామున హైదరాబాద్ లో మరణించారు. ఆయన వయస్సు 83 సంవత్సరాలు. కోట శ్రీనివాస రావు మృతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, పలువురు రాష్ట్ర మంత్రులు, సినీ ప్రముఖులు కోట శ్రీనివాస రావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. కోట శ్రీనివాస రావు సుమారు 750కి పైగా చిత్రాలలో నటించారు.

**DESK**

----------------------

**BIHAR SIR REVELATIONS**

బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణలో భాగంగా బూత్ స్థాయి అధికారులు చేస్తున్న ఇంటింటి వివరాల నమోదులో ఇతర దేశాల పౌరులు కూడా నివాసం ఉంటున్నట్లు వెల్లడైంది. ఈ వివరాల నమోదులో నేపాల్, బంగ్లాదేశ్, మయన్మార్ నుండి పెద్ద సంఖ్యలో పౌరులను గుర్తించారు. ఈ వ్యక్తులు ఆధార్, నివాస ధృవ పత్రం, రేషన్ కార్డ్, ఇతర పత్రాలతో సహా అన్ని పత్రాలను పొందగలిగారని వెల్లడైనట్లు ఎన్నికల సంఘం వర్గాలు తెలిపాయి.

**NSD**

--------------------

**IRAN FM- NUCLEAR TALKS**

ఇరాన్ తన అణు కార్యక్రమంపై చర్చలకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆ దేశ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చి అన్నారు. చర్చలు మళ్లీ ప్రారంభమైతే, అది అమెరికా లేదా ఇతర పార్టీలు చేసే యుద్ధానికి దారితీయదని హామీ ఇవ్వాలని విదేశీ రాయబారులు, ప్రతినిధులతో నిన్న జరిగిన సమావేశంలో అరఘ్చి అన్నారు. ఇటీవలి ఇజ్రాయెల్-ఇరాన్ పోరాటం దౌత్యానికి, చర్చల ద్వారా అంగీకరించిన పరిష్కారానికి తిరిగి రావడం తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని నిరూపించిందని అరఘ్చి అన్నారు.

**NSD**

--------------------
**IMD WEATHER**

మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్‌లలో ఈ రోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు నారింజ రంగు ప్రమాద హెచ్చరికను జారీ చేసింది. కేరళతో పాటు కర్ణాటక తీరప్రాంతంలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. దేశంలోని ఈశాన్య ప్రాంతంలో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ తెలిపింది. సీనియర్ IMD శాస్త్రవేత్త డాక్టర్ R K జెనామణి ఆకాశవాణితో మాట్లాడుతూ..

**SB – Jenamani**

**NSD**

--------------------
**ED FRAUD**

రియల్ ఎస్టేట్ సంస్థ - పెరల్స్ ఆగ్రోటెక్ కార్పొరేషన్ లిమిటెడ్ - PACL దాని డైరెక్టర్లు, ప్రమోటర్లపై జరుగుతున్న దర్యాప్తుకు సంబంధించి ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ ED 762 కోట్ల 47 లక్షల రూపాయల విలువైన స్థిరాస్తులను తాత్కాలికంగా జప్తు చేసింది.

**NSD**

--------------------

**WIMBLEDON TENNIS DAY**

వింబుల్డన్ పురుషుల సింగిల్స్ ఫైనల్ మ్యాచ్ ఈ రోజు ఇటలీ, స్పెయిన్ దేశాల మధ్య జరుగుతుంది. ఆల్ ఇంగ్లాండ్ క్లబ్‌లో జరిగే ఈ  ఫైనల్ మ్యాచ్ లో ఇటలీకి చెందిన ప్రపంచ నంబర్ 1 క్రీడాకారుడు జానిక్ సిన్నర్, స్పెయిన్‌కు చెందిన కార్లోస్ అల్కరాజ్‌తో ఈ సాయంత్రం పోటీపడతారు. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రాత్రి ఎనిమిదిన్నరకు ప్రారంభం అవుతుంది. మొదటి సెమీఫైనల్‌లో అమెరికన్ క్రీడాకారుడు టేలర్ ఫ్రిట్జ్‌ను ఓడించి అల్కరాజ్ ఫైనల్‌కు చేరుకున్నారు. రెండవ సెమీఫైనల్ లో సెర్బియాకు చెందిన నోవాక్ జొకోవిచ్‌ను ఓడించి సిన్నర్ ఫైనల్‌కు చేరుకున్నారు.

**NSD**

**--------------------**

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం.. తిరిగి సాయంత్రం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

----------------------

**SJ** **DP-I**

**13-07-2025**

**JAISHANKAR SINGAPORE**

External Affairs Minister Dr S. Jaishankar who is on a visit to Singapore, today met his Singaporean counterpart Vivian Balakrishnan. In a social media post, Dr Jaishankar said, Singapore is at the heart of India's Act East Policy.  The External Affairs Minister also met Chairman-designate of Temasek Holdings Teo Chee Hean today. Dr Jaishankar discussed the transformation underway in India and its investment opportunities.  In a social media post, Vivian Balakrishnan said, as the world inexorably transitions into multi-polarity, India will play an increasingly important role as one of these major poles of opportunity.  After his visit to Singapore, the External Affairs Minister will reach Tianjin in China to participate in the SCO Council of Foreign Ministers' Meeting. He will also hold bilateral meetings on the sidelines of the meeting.

**<><>ANUPAM/0950**

**SJ DP-II 13.07.2025**

**WIMBLEDON TENNIS DAY**

At Wimbledon 2025, World No. 1 Jannik Sinner of Italy will face two-time defending champion Carlos Alcaraz of Spain in the Men's Singles final at the All England Club this evening. The match is scheduled to begin at 8:30 PM Indian Standard Time. Alcaraz advanced to the final after defeating American Taylor Fritz in the first semifinal, while Sinner overcame Serbia’s Novak Djokovic in the second semifinal clash. Alcaraz has won each of their last five encounters. However, Sinner did claim victory in their only previous meeting at Wimbledon 2022.

In the Women's Singles, Iga Świątek clinched her maiden Wimbledon title after thrashing Amanda Anisimova in a one-sided final. Poland’s Świątek defeated the American 6-0, 6-0 in just 57 minutes to secure her sixth Grand Slam title and first at Wimbledon. The victory also makes her the first Polish woman to lift the prestigious Venus Rosewater Dish.

Meanwhile, Julian Cash and Lloyd Glasspool made history by becoming the first all-British pair to win the men's doubles title at Wimbledon since 1936. The duo defeated Australia’s Rinky Hijikata and the Netherlands’ David Pel in straight sets.

**<><><>MANIK/CB/1029 HRS**

**SJ DP-I 13.07.2025**

**PREZ NOMINATION**

President Droupadi Murmu has nominated eminent lawyer Ujjwal Deorao Nikam, Social Worker C Sadanandan Master, former Foreign Secretary Harsh Vardhan Shringla and historian and acidemician Dr Meenakshi Jain to Rajya Sabha. In a notification, the Ministry of Home Affairs informed about the decision.

Mr Nikam who hails from Maharashtra has served as a government counsel in the Mumbai terror attacks case.

C. Sadanandan Master from Kerala has a long career in education. He has been a victim of political violence and lost both his legs. Mr. Shringla has also served as Ambassador to the United States, Bangladesh and Thailand. He served as Chief Coordinator for India’s G20 Presidency in 2023. Dr. Jain has served as Associate Professor of history at Gargi College, University of Delhi. The President nominates 12 persons to the Upper House of Parliament for their contributions towards arts, literature, sciences and

social services.

**<><>ANUPAM/0925**

**SHUKLA DP-I**
**13-07-2025**
**AXIOM MISSION - SHUKLA**

The return journey of Indian Astronaut Group Captain Shubhanshu Shukla and three other crew members of the Axiom-4 mission will begin tomorrow. In a social media post, Science and Technology Minister Dr. Jitendra Singh said, the undocking has been scheduled for tomorrow at 4:30 PM IST. He said, the crew will arrive back to earth on Tuesday at around 3:00 PM IST.

Group Captain Shukla is on a 14-day mission to the International Space Station. He became the first Indian to visit the International Space Station and the second Indian astronaut after Wing Commander Rakesh Sharma, who went to space in 1984. During the journey, Group Captain Shukla did seven India-specific experiments.

**DIPENDRA/0937**

**SHUKLA MP-II**
**13.07.2025**
**IRAN FM- NUCLEAR TALKS**

Iranian Foreign Minister Seyed Abbas Araghchi has said, Iran has always been, and will be, ready for talks on its nuclear program. At a meeting with foreign ambassadors and representatives yesterday, Araghchi said, it should be guaranteed that in case the negotiation starts again, it will not lead to a war waged by the United States or other parties. Araghchi said that the recent Israel-Iran fighting proved that there is no other alternative but to return to diplomacy and a negotiated and agreed solution. The minister added, The United States betrayed diplomacy and the negotiating table by assisting Israel in attacking Iran and its nuclear facilities afterward. He further said, In any negotiation, the nuclear rights of the Iranian people, including the domestic enrichment of uranium, should be respected.

**SANYUKTA/IANS/0748**

**SHUKLA MP-I 13.07.2025**

**IMD WEATHER**

India Meteorological Department (IMD) has issued orange alert for heavy to very heavy rainfall over Madhya Pradesh, Rajasthan, Gujarat, Uttarakhand today.

Talking to Akashvani News, senior IMD Scientist Dr R K Jenamani said that heavy rainfall conditions will continue over parts of Himachal Pradesh, Uttarakhand and Rajasthan during the next 3 to 4 days. He added that similar conditions will continue over Eastern part of the country including West Bengal, Sikkim, Bihar, Jharkhand and Odisha during the next two days.

**[ SB - Jenamani / mail ]**

IMD said, heavy rainfall is expected in Kerala and Coastal Karnataka today. Light to moderate rainfall accompanied with thunderstorm and lightning likely to continue over Northeastern part of the country.

**ANUPAM/ADARSH/0714**

**SJ DP-I 13.07.2025**

**PM - RAJYA SABHA NOMINATION**

Prime Minister Narendra Modi has congratulated eminent lawyer Ujjwal Deorao Nikam, Social Worker C Sadanandan Master, former Foreign Secretary Harsh Vardhan Shringla and historian and academician Dr Meenakshi Jain on being nominated to the Rajya Sabha. In a series of social media post, Mr Modi said, Ujjwal Nikam’s devotion to the legal field and to the Constitution is exemplary. The Prime Minister added that he has not only been a successful lawyer but also been at the forefront of seeking justice in important cases. He said, during his entire legal career, Mr Nikam has always worked to strengthen Constitutional values and ensure common citizens are always treated with dignity.

Prime Minister said, Harsh Vardhan Shringla has excelled as a diplomat, intellectual and strategic thinker. He said, over the years, he has made key contributions to India’s foreign policy and also contributed to the G20 Presidency. Congratulating C. Sadanandan, Mr Modi said, his life is the epitome of courage and refusal to bow to injustice. The Prime Minister

highlighted that his efforts as a teacher and social worker are commendable and he is also extremely passionate towards youth empowerment. Mr Modi said, Dr. Meenakshi Jain has distinguished herself as a scholar, researcher and historian. The Prime Minister added that her work in the fields of education, literature, history and political science have enriched academic discourse significantly.

**BIHAR SIR REVELATIONS**

In Bihar, the ongoing Special Intensive Revision (SIR) drive of voters list has successfully detected a large number of citizens from Nepal, Bangladesh and Myanmar during door-to-door verification by the BLOs.

The ECI sources said that it was revealed to the BLOs on the duty that these persons have been able to procure all documents including Aadhaar, Domicile Certificate, Ration Card and others.

With these revelations during the SIR, some apprehensions are corroborated and the concerns are being duly addressed by the Elections Commission of India.

The ECI sources say that after proper enquiry, which is to be conducted from 1st Aug till 30 Aug, if found true, such names shall not be included in the final list to be published on 30th September this year.

**DHARMENDRA/PATNA/ MAIL 1140 HRS**